క్లుప్తంగా

రేపు సారంగపాణి ప్రాజెక్టు ప్రారంభోత్సవం

తిరుపతి(అలిపిరి): చిత్తూరు జిల్లా కార్వేటిన గరం ప్రాంతంలో నివసించిన 17వ శతాబ్దానికి చెందిన ప్రముఖ కవి, కర్ణాటక సంగీత స్వరకర్త సారంగపాణి పేరిట టీటీడీ ఓ ప్రాజెక్టును ప్రారంభించనుందని శ్వేత సంచాలకులు భూమన సుబ్రహ్మణ్యంరెడ్డి(భూమన్) తెలిపారు. శ్రీ వేణుగోపాల స్వామివారిని కీర్తిస్తూ సారంగపాణి తెలుగు, సంస్కృత భాషల్లో సుమారు 5 వేల కీర్తనలు రచించారు. మార్చి 7వ తేదీ గురువారం మధ్యాహ్నం 3 గంటలకు తిరుపతిలోని శ్వేత భవనంలో ఈ ప్రాజెక్టు ప్రారంభోత్సవం జరగనుందన్నారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా పద్మభూషణ్ అవార్డు గ్రహీత, ప్రముఖ సినీ సంగీత కళాకారిణి డా.పి.సుశీల, ముఖ్య అతిథిగా టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, ప్రత్యేక అతిథులుగా ఈఓ ఏవీ ధర్మారెడ్డి, జేఈఓ వీరబ్రహ్మం, గౌరవ అతిథిగా ఎస్వీబీసీ చైర్మన్ సాయికృష్ణ యాచేంద్ర విచ్చేయనున్నారని తెలిపారు.

మాజీ ఉపరాష్ట్రపతికి ఘన స్వాగతం



మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు స్వాగతం పలుకుతున్న బీజేపీ నాయకులు

తిరుపతి గాంధీ రోడ్: మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు బీజేపీ నాయకులు పద్మావతి అతిథిగృహం వద్ద ఘన స్వాగతం పలికారు. మంగళవారం వ్యక్తిగత పనులపై తిరుపతికి చేరుకున్న ఆయనకు బీజేపీ నాయకులు భాను ప్రకాష్ రెడ్డి, గుండాల గోపీనాథ్ రెడ్డి తదితరులు పుష్పగుచ్ఛాలతో పూలమాలలతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు.

షట్టర్ దొంగల అరెస్ట్

తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం అవిలాల పంచాయతీ పరిధిలో దుకాణాల షట్టర్లను పగలకొట్టి దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను తిరుపతి రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. తిరుపతి రూరల్ సీఐ తమీమ్ అహ్మద్ తెలిపిన వివరాల మేరకు.. ఇటీవల అవిలాల వద్ద దుకాణాల షట్టర్లను పగలకొట్టి తిరుపతి బొమ్మగుంటకు చెందిన గాయం గణేష్ రెడ్డి, సాకే దినేష్ దొంగతనానికి ప్రయత్నించారు. నాటి నుంచి తప్పించుకుని తిరుగుతున్నారు. సోమవారం సాయంత్రం తిరుపతి రూరల్ మండలం రామానుజపల్లి సర్కిల్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తమీమ్ అహ్మద్ తెలిపారు.

రెండోసారి గంగమ్మ ఆలయ చైర్మన్‌గా కట్టా



కట్టా గోపియాదవ్

తిరుపతి కల్చరల్: శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయ చైర్మన్‌గా ప్రస్తుతం కొనసాగుతున్న కట్టా గోపియాదవ్‌ను రెండవ సారి చైర్మన్‌గా నియమిస్తూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తిరుపతి గ్రామదేవత గంగమ్మ తల్లికి మరింత సేవ చేసే భాగ్యం కల్పిస్తూ తనను రెండవ సారి చైర్మన్‌గా నియమించడానికి చొరవ చూపుతున్న టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, డెప్యూటీ మేయర్ భూమన అభినయరెడ్డికి రుణపడి ఉంటానన్నారు.

నిందితుడికి రిమాండ్

తిరుపతి లీగల్: చెక్ బౌన్స్ కేసులో కోర్టుకు హాజరు కానందుకు తిరుపతి భవాని నగర్‌కు చెందిన వక్కల ఉమాపతికి 15వ తేదీ వరకు రిమాండ్ విధిస్తూ తిరుపతి ఆరో అదనపు జూనియర్ ప్రత్యేక కోర్టు మంగళవారం ఆదేశాలు జారీ చేసినట్లు ఫిర్యాదు తరపు న్యాయవాది అప్పిలి ఉమాపతి తెలిపారు. తిరుపతి కొర్లగుంటకు చెందిన జి.నాగరాజు వద్ద వక్కల ఉమాపతి రూ.6 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. ఆ సొమ్ము చెల్లించే క్రమంలో అతను నాగరాజుకు చెక్కు ఇచ్చాడు. ఆ చెక్కు బౌన్స్ అయింది. దీంతో అతను ఉమాపతిపై చెక్ బౌన్స్ కేసు దాఖలు చేశాడు. కేసు వాయిదాలకు ఉమాపతి హాజరు కాకపోవడంతో కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్‌ను జారీ చేసింది. కోర్టు కమిషనర్ ఆ వారెంట్‌ను అమలు చేస్తూ అతన్ని కోర్టులో హాజరు పరిచారు. దీంతో న్యాయమూర్తి ఉమాపతికి రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

నంది వాహనంపై కపిలేశ్వరుడి వైభవం

తిరుపతి కల్చరల్: శ్రీకపిలేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదోరోజు మంగళవారం రాత్రి సర్వాంగ సుందర అలంకారప్రియుడై శ్రీకపిలేశ్వరస్వామి అధికార నంది వాహనంపై అధిరోహించి పురవీధుల్లో విహరిస్తూ భక్తులకు కటాక్షించారు. రాత్రి 7 నుంచి 9 గంటల వరకు స్వామివారి అధికార నంది వాహనసేవ వేడుకగా సాగింది. గజరాజులు ముందు కదులుతుండా, కళాబృందాల కోలాటాలు, భజనల నడుమ స్వామివారి అధికార నంది వాహనసేవ కోలాహలంగా నిర్వహించారు. అడుగడుగునా భక్తులు స్వామి, అమ్మవారికి కర్పూర నీరాజనాలు పలికి దర్శించుకున్నారు. కాగా ఉదయం 7 నుంచి 9 గంటల వరకు స్వామివారి మకర తిరుచ్చి ఉత్సవం జరిగింది. శ్రీసోమస్కంధమూర్తిగా శ్రీకామాక్షి అమ్మవారి సమేతంగా తిరుచ్చిపై కొలువై పురవీధుల్లో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. భజన మండళ్ల కోలాటాలు, భజనలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామి పురవీధుల్లో ఊరేగుతూ దర్శనమిచ్చారు. అనంతరం ఆలయ ఆవరణలోని మండపంలో అర్చకులు స్నపన తిరుమంజనం వేడుకగా చేపట్టారు. శ్రీసోమస్కంధమూర్తి, శ్రీకామాక్షి అమ్మవారికి పాలు, పెరుగు, తేనె, పండ్లరసాలు, చందనంతో అభిషేకం చేశారు. స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరోరోజు బుధవారం ఉదయం వ్యాఘ్రవాహనం, రాత్రి గజ వాహనంపై స్వామివారు దర్శనమివ్వనున్నారు. కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ దేవేంద్ర బాబు, ఏఈఓ సుబ్బరాజు, సూపరింటెండెంట్ భూపతి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు రవికుమార్, బాలకృష్ణ, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





తిరుచ్చిపై కొలువై భక్తులకు దర్శనమిస్తున్న శ్రీకామాక్షి అమ్మవారి సమేత శ్రీకపిలేశ్వరస్వామి, వాహన సేవ ముందు కోలాట భజనలు చేస్తున్న కళాకారులు

అలరించిన సంగీత, నృత్య ప్రదర్శన

తిరుపతి కల్చరల్: శ్రీకపిలేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదోరోజు మంగళవారం రాత్రి ఎస్వీ సంగీత, నృత్య కళాశాల, ఎస్వీ నాదస్వర, డోలు పాఠశాల వారి ఆధ్వర్యంలో ప్రదర్శించిన సంగీత, నృత్య కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదిపై అధ్యాపకురాలు రవిప్రభ, సుబ్రమణ్యం వారి శిష్యబృందం ప్రదర్శించిన నాదస్వర కచేరి అలరించింది. అనంతరం కళాశాల మృదంగం అధ్యాపకులు సుధాకర్, రమేష్, శంకర్ వారి శిష్య బృందంతో ప్రదర్శించిన మృదంగ లయ విన్యాసం శ్రవణానందకరంగా సాగింది. అనంతరం కళాశాల పూర్వ విద్యార్థిని సుభాషిణి బృందం ప్రదర్శించిన నృత్యాభినయం కనువిందు చేసింది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఉమాముద్దుబాల, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





నంది వాహనంపై దర్శనమిస్తున్న శ్రీకామాక్షి అమ్మవారి సమేత శ్రీకపిలేశ్వరస్వామి, కళాకారుల నాదస్వర కచేరి ప్రదర్శన

మహా శివరాత్రి ఉత్సవాలకు ఆహ్వానం

తిరుచానూరు(చంద్రగిరి): తిరుచానూరు యోగిమల్లవరంలో వెలసిన శ్రీకామాక్షి సమేత పరాశరేశ్వర స్వామివారి మహాశివరాత్రి ఉత్సవాలు మార్చి 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు వైభవంగా నిర్వహించనున్నారు. ఆలయ చైర్మన్ శ్రీధర్ రెడ్డి మంగళవారం తిరుపతి నగర డిప్యూటీ మేయర్, సమన్వయకర్త భూమన అభినయ్ రెడ్డిని మర్యాద పూర్వకంగా ఆయన నివాసంలో కలిశారు. శివరాత్రి ఉత్సవాలకు విచ్చేసి స్వామి, అమ్మవార్లను దర్శించుకోవాలంటూ ఆహ్వాన పత్రికను అందజేశారు. మూడు రోజుల పాటు ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్యూలైన్లతో పాటు అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆయనతో పాటు ఆలయ పాలక మండలి సభ్యులు వాసు, ఉప సర్పంచ్ సునీల్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డిని శివరాత్రి ఉత్సవాలకు ఆహ్వానిస్తున్న చైర్మన్ శ్రీధర్ రెడ్డి

వర్మీ కంపోస్ట్ తయారీపై శిక్షణ

తిరుపతి సిటీ : స్థానిక ఎస్వీ వ్యవసాయ కళాశాల కీటక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గ్రామీణ మహిళలకు వర్మీ కంపోస్ట్ ఎరువుల తయారీపై మంగళవారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేట్ డీన్ డాక్టర్ జి.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ మహిళలు ఇంటిలోని వ్యర్థాలను పశువుల ఎరువులతో కలిపి ఇంటి వద్దనే వర్మీ కంపోస్ట్‌ను తయారు చేసుకోవచ్చన్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాలలో పెంచుకునే పెరటితోటలకు విరివిగా కంపోస్ట్‌ను ఉపయోగించుకుంటే మంచి దిగుబడికి అవకాశం ఉంటుందన్నారు. రసాయన రహిత ఆకుకూరలు, కూరగాయలను గ్రామీణ మహిళలు పండించవచ్చని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో ఇటీవల కాలంలో ప్రాచుర్యం పొందుతున్న మిద్దెతోటలకు సైతం వర్మీకంపోస్ట్‌ను ఉపయోగిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. అనంతరం వర్మీ కంపోస్ట్ తయారు చేసే పద్ధతులను అధ్యాపకులు మహిళలకు వివరించారు. తయారు చేసిన వర్మీకంపోస్టును హాజరైన మహిళలకు ఆయన అందజేశారు. శిక్షణలో ప్రొఫెసర్ రాజశ్రీ, డాక్టర్ ఎంఎస్వీ చలం, తిరుపతి గ్రామీణ ప్రాంత మహిళలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.



శిక్షణకు హాజరైన మహిళలకు వర్మీ కంపోస్ట్‌ను అందజేస్తున్న డీన్ ప్రభాకర్‌రెడ్డి

పారదర్శకంగా సార్వత్రిక ఎన్నికలు

తిరుపతి తుడా: రానున్న సార్వత్రి ఎన్నికలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహిస్తామని, దీనికి జాతీయ ఎన్నికల కమిషనర్ నిబంధనలను అనుసరించి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని తిరుపతి నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి, కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ స్పష్టం చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల సన్నద్ధతపై తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న చర్యలపై మంగళవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆమె సమావేశం నిర్వహించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ తిరుపతి నియోజకవర్గంలో 267 పోలింగ్ బూత్‌లు ఉండగా, 1,500 ఓటర్లు దాటిన పోలింగ్ బూత్‌లు 4 ఉన్నాయన్నారు. వాటికి సమీపంలోనే మరో 4 సహాయ బూత్‌లు ఏర్పర్చేందుకు ఎన్నికల కమిషన్కు ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. తిరుపతి అర్బన్ తహసీల్దారు వెంకట సూర్యనారాయణరెడ్డి, మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, డిప్యూటీ తహసీల్దారు అశోక్ రెడ్డి, ఏఈఆర్వోలు, ఎన్నికల సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.



రాజకీయ పార్టీల నాయకులతో సమీక్షిస్తున్న కమిషనర్ అదితి సింగ్

ఆయుర్వేద వైద్యునికి కేంద్ర విశిష్ట పురస్కారం

తిరుపతి తుడా: టీటీడీ ఆయుర్వేద వైద్యశాలతో పాటు తిరుపతి నగరంలో 36 ఏళ్లుగా ఆయుర్వేద వైద్యులుగా విశేష సేవలందించిన డాక్టర్ మురళీకృష్ణకు కేంద్ర విశిష్ట పురస్కారం లభించింది. ఆయన సేవలను గుర్తించిన ఆయుష్ అనుబంధ సంస్థ నేషనల్ అకాడమీ ఆఫ్ ఆయుర్వేదిక్ అత్యున్నత పురస్కారాన్ని అందజేసింది. మంగళవారం ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ మురళీకృష్ణను ఫెలో ఆఫ్ నేషనల్ అకాడమీ ఆఫ్ ఆయుర్వేదిక్ అవార్డుతో ఘనంగా సత్కరించింది. కేంద్ర ఆయుష్ విభాగం కార్యదర్శి డాక్టర్ రాజేష్ కొటేచా చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ భారతీయ సనాతన వైద్య విధానాన్ని ప్రజలందరికీ అందించేందుకు తన వంతు కృషి చేశానన్నారు. రాష్ట్రీయ ఆయుర్వేద విద్యాపీఠం అధ్యక్షులు పద్మభూషణ్ వైద్య దేవేంద్ర త్రిగురు, నేషనల్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ వందన, ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద డైరెక్టర్ తనుజ నేస్రి పాల్గొన్నారు.



పురస్కారం అందుకుంటున్న డాక్టర్ మురళీకృష్ణ

విపత్తులప్పుడు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ లక్ష్మీ శ

తిరుపతి అర్బన్: విపత్తుల సమయంలో నష్టాలకు తావులేకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖ, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (సెబ్) శాఖలతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా ముందస్తుగా తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అధునాతన సౌకర్యాలతో సిద్ధంగా ఉండాలని చెప్పారు. టెక్నాలజీని అవసరమైన మేరకు వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక జిల్లా అధికారి రమణయ్య వివరిస్తూ విపత్తు స్పందనలో భాగంగా వరదలు, తుపాన్లు, అగ్ని ప్రమాదాలు చేటు చేసుకున్న సమయంలో ప్రజల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మిచాంగ్ తుపాన్ సమయంలో 73 మందిని కాపాడామని వివరించారు. జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి రాజేంద్ర వివరిస్తూ సారా, గంజాయి, మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఎప్పటికప్పుడు నియంత్రిస్తున్నామని తెలిపారు. చెన్నై, బెంగళూరు సరిహద్దు చెక్‌పోస్టుల్లో తరచూ తనిఖీలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. గంజాయి నియంత్రణలో 2023లో అత్యధికంగా 64 కేసులు నమోదయ్యాయని, మాదక ద్రవ్యాల నియంత్రణ, నిరోధానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని చెప్పారు. కళాశాలలు, ముఖ్యమైన కూడళ్లలో మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాలు, చట్టపరమైన చర్యలపై హోర్డింగులు ప్రచార సామగ్రి వినియోగించి అవగాహన కల్పించాలని సూచించారు. వైజాగ్, బెంగళూరు, చెన్నై నుంచి రాకపోకలపై నిఘా ఏర్పాటు చేశామని, అలాగే రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తమిళనాడు, కర్ణాటక సరిహద్దులో ఆరు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో సెబ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

క్యారమ్స్ విజేత చీర్ల కిరణ్

తిరుపతి(అలిపిరి): టీటీడీ పరేడ్ గ్రౌండ్‌లో టీటీడీ ఉద్యోగుల క్రీడాపోటీలు పోటాపోటీగా సాగుతున్నాయి. మంగళవారం జరిగిన 45 ఏళ్లు పైబడిన ఉద్యోగుల బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో గోపాలకృష్ణారెడ్డి జట్టు విజయం సాధించింది. మధుసూదనరావు జట్టు రన్నరప్‌గా నిలిచింది. 45 ఏళ్లలోపు ఉద్యోగుల క్యారమ్స్ సింగిల్స్ పోటీల్లో చీర్ల కిరణ్ విజయం సాధించగా, శంకర్ కుమార్ రన్నరప్‌గా నిలిచారు. డబుల్స్‌పోటీల్లో చీర్లకిరణ్, శంకర్ కుమార్ జట్టు విజయం సాధించగా.. రమేష్‌బాబు, కోదండశెట్టి జట్టు రన్నరప్‌గా నిలిచింది.



క్యారమ్స్ ఆడుతున్న క్రీడాకారులు

చౌకదుకాణాల్లో రాగిపిండి

తిరుపతి అర్బన్: 2024 సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పెద్ద ఎత్తున రాయితీతో కూడిన రాగి పిండిని ఇవ్వాలని భావించిందని జిల్లా సివిల్ సప్లై అధికారి రాజారఘువీర్ తెలిపారు. ఇందులో భాగంగానే చౌకదుకాణాల్లో కిలో రాగిపిండి రూ.11కే విక్రయిస్తున్నట్లు వెల్లడించారు. మరో వైపు రాగులు కేజీ నుంచి మూడు కేజీల వరకు ఒక్కో కార్డుకు ఇస్తున్నట్లు చెప్పారు. ఇంకో వైపు కందిపప్పు కేజీ రూ.67కే ఇస్తున్నామని ఆయన వెల్లడించారు.

దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి అర్బన్: మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖలో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. వన్‌స్టాప్ సెంటర్ (సఖి) అత్యవసర సేవల ఉద్యోగాలకు (కాంట్రాక్టు) ప్రాతిపదికన ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలోని మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు ఐదేళ్లు, వికలాంగులకు 10 ఏళ్ల వయసు సడలింపు ఉంటుందన్నారు. అత్యాచార బాధితులకు వన్ స్టాప్ సెంటర్ (సఖి)లో ఉద్యోగాలకు 50 శాతం రిజర్వేషన్ ఉందన్నారు. ఈ నెల 16వ తేదీ వరకు జిల్లా స్త్రీ, శిశు అభివృద్ధి, మహిళా సాధికారతాధికారి, రూమ్ నం.506, బీ–బ్లాక్, 5వ అంతస్తు, తిరుపతి కలెక్టరేట్‌లో సమర్పించాలన్నారు. పూర్తి వివరాల కోసం తిరుపతి.ఏపీ.జీవో వీ.ఇన్ వెబ్‌సైట్ పరిశీలించాలన్నారు.

శివరాత్రి పర్వదినాన విశేష పూజలు



కాశీ విశ్వేశ్వరస్వామి(ఫైల్)

తిరుపతి కల్చరల్: నరసింహ తీర్థం రోడ్డులోని మంచినీళ్ల గుంట సమీపంలో ఉన్న శ్రీకాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రి పర్వదినాన విశేష పూజలు చేపడుతున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు సూర్యనారాయణ శర్మ, సుబ్రహ్మణ్య శర్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 8వ తేదీన ఉదయం 4 గంటలకు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, 8 నుంచి 11.30 గంటల వరకు స్వామివారి సర్వదర్శనం ఉంటుందన్నారు. అలాగే మధ్యాహ్నం 12 గంటలకు రుద్రాభిషేకం, రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాల రుద్రాభిషేకం ఉంటుందన్నారు. 9వ తేదీ ఉదయం 2 గంటలకు అఘోర పాశుపత మహా రుద్రాభిషేకం, 4.30 గంటలకు రుద్రహోమం వంటి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

శ్రీవారి దర్శనానికి 12 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో 12 కంపార్ట్‌మెంట్లు నిండాయి. సోమవారం అర్ధరాత్రి వరకు 70,570 మంది స్వామి వారిని దర్శించుకోగా 22,490 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.4.20 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. దర్శన టిక్కెట్లు లేని భక్తులకు 12 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనం లభిస్తోంది.

శాస్త్ర పరిరక్షణలో ఎన్ఎస్‌యూదే ప్రథమ స్థానం



భూమిపూజలో కంచి కామకోటి పీఠం అధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి

తిరుపతి సిటీ: శాస్త్ర పరిరక్షణలో జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం (ఎన్ఎస్‌యూ) ప్రథమ స్థానంలో ఉందని కంచి కామకోటి పీఠం అధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి కొనియాడారు. మంగళవారం వర్సిటీలో జరిగిన శంకరాచార్య భాష్య మండప భూమి పూజ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ సంస్కృత విద్యాలయంతో పాటు సంస్కృత భాష, శాస్త్రాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. అనంతరం వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ వర్సిటీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి పాద స్పర్శతో పవిత్రమైందన్నారు. అకడమిక్ డీన్ టీవీ రాఘవాచార్యులు, కే.గణపతిభట్, రిజిస్ట్రార్ రమాశ్రీ పాల్గొన్నారు.

మహిళా సాధికారతతోనే పురోభివృద్ధి

తిరుపతి సిటీ : స్థానిక ఎస్‌జీఎస్ ఆర్ట్స్ కళాశాలలో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ పి.కృష్ణ ప్రశాంతి హాజరై మాట్లాడుతూ సమాజంలో పురుషులతో పాటు మహిళలకు ఉన్న సమాన హక్కులపై విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండాలన్నారు. నేటి సమాజంలో ఎంతోమంది మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారిని విద్యార్థినులు ఆదర్శంగా తీసుకుని జీవితాన్ని మలుచుకోవాలన్నారు. అనంతరం ప్రిన్సిపల్ డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ మహిళా సాధికారతతోనే దేశం పురోభివృద్ధి చెందుతుందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించి భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ సంస్థ రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ చంద్రకేశవులు, డి.పరమేశ్వర్, అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు.



మహిళా దినోత్సవంలో పాల్గొన్న అతిథులు, విద్యార్థులు

రాయలసీమ రంగస్థలి ఆధ్వర్యంలో..

తిరుపతి కల్చరల్: రాయలసీమ రంగస్థలి ఆధ్వర్యంలో మంగళవారం మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళామతల్లికి సేవలందిస్తున్న ఆధ్యాత్మిక భజన కళాకారులైన పార్వతమ్మ, జయంతి, జయమ్మ, పద్మను జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో రంగస్థలి కళాకారులు పాల్గొన్నారు.

ప్రపంచాన్ని మార్చే శక్తి స్వరూపిణి స్త్రీ

తిరుపతి సిటీ: ప్రపంచాన్ని మార్చే శక్తి స్వరూపిణి స్త్రీమూర్తికి ఉంటుందని తెలంగాణ రాష్ట్ర మాజీ ట్రైబల్ వెల్ఫేర్ మినిస్టర్ సత్యవతి రాథోడ్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకుని సాధించే దిశగా అడుగులు పడాలన్నారు. విద్యార్థినులు సమాజంలో గుర్తింపు పొందేలా తమ సత్తా చాటాలని సూచించారు. అనంతరం ప్రొఫెసర్ సీతా కుమారి మాట్లాడుతూ మహిళల చట్టాలపై విద్యార్థి దశ నుంచి అవగాహన పెంచుకోవాలని సూచించారు. అనంతరం వర్సిటీ ఆవరణలో ఇంటర్నల్ కంప్లైంట్ సెల్ ఫర్ ఉమెన్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో వీసీ కృష్ణమూర్తి, ప్రొఫెసర్ కే గణపతి భట్, రిజిస్ట్రార్ రమాశ్రీ, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు



కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న తెలంగాణ మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, వీసీ

క్లుప్తంగా

నేడు అవిలాల, తుమ్మలగుంటలో వై ఏపీ నీడ్స్ జగన్

తిరుపతి రూరల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని బుధవారం తిరుపతి రూరల్ మండలం అవిలాల, తుమ్మలగుంట పంచాయతీల్లో నిర్వహించనున్నారు. తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా పాల్గొంటారు. మధ్యాహ్నం 3గంటలకు అవిలాల, సాయంత్రం 5 గంటలకు తుమ్మలగుంటలో ఈ కార్యక్రమం జరుగుతుంది. ఆయా పంచాయతీల సర్పంచ్‌ల అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొంటారు.

సకాలంలో రుణాలు మంజూరు

చంద్రగిరి: సకాలంలో బ్యాంకర్లు రుణాలను మంజూరు చేసి అభివృద్ధికి సహరించాలని యూనియన్ బ్యాంకు తిరుపతి జిల్లా ఎల్‌డీఎం అధికారి సుభాష్ కోరారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జేఎంఎల్‌బీసీ లీడ్ బ్యాంకు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని బ్యాంకుల మేనేజర్లు, హార్టికల్చర్, వెలుగు సిబ్బంది, వ్యవసాయశాఖ, మండల స్థాయి అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ పథకాలపై సమీక్షించారు. పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ, కేసీసీ పశు రుణాలు, కేసీసీ జగనన్న తోడు, స్టాండ్ అప్ ఇండియా వంటి పథకాలను బ్యాంకులకు నిర్దేశించిన టార్గెట్‌లను పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. జిల్లా అభివృద్ధిలో బ్యాంకర్లు కలసి కట్టుగా పని చేయాలని సూచించారు. రైతులకు, ఎంఎస్ఎంఈ ఖాతాదారులకు సకాలంలో రుణాలను మంజూరు చేసి వారి అభివృద్ధికి సహకరిద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాబార్డ్ డీడీఎం సునీల్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్‌సిటి డైరెక్టర్ సురేష్ బాబు, డీఆర్‌డీఏ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రి పర్వదినాన విశేష పూజలు

తిరుపతి కల్చరల్: నరసింహ తీర్థం రోడ్డులోని మంచినీళ్ల గుంట సమీపంలో ఉన్న శ్రీకాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రి పర్వదినాన విశేష పూజలు చేపడుతున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు సూర్యనారాయణ శర్మ, సుబ్రహ్మణ్య శర్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 8వ తేదీన ఉదయం 4 గంటలకు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, 8 నుంచి 11.30 గంటల వరకు స్వామివారి సర్వదర్శనం ఉంటుందన్నారు. అలాగే మధ్యాహ్నం 12 గంటలకు రుద్రాభిషేకం, రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాల రుద్రాభిషేకం ఉంటుందన్నారు. 9వ తేదీ ఉదయం 2 గంటలకు అఘోర పాశుపత మహా రుద్రాభిషేకం, 4.30 గంటలకు రుద్ర హోమం వంటి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

శ్రీవారి దర్శనానికి 12 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో 12 కంపార్ట్‌మెంట్లు నిండాయి. సోమవారం అర్ధరాత్రి వరకు 70,570 మంది స్వామివారిని దర్శించుకోగా 22,490 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.4.20 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. దర్శన టిక్కెట్లు లేని భక్తులకు 12 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనం లభిస్తోంది.

దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి అర్బన్: మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖలో ఉద్యోగాల భర్తీకి దర ఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీ శ తెలిపారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వన్‌స్టాప్ సెంటర్ (సఖి) అత్యవసర సేవల ఉద్యోగాలకు (కాంట్రాక్టు) ప్రాతిపదికన ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలోని మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు ఐదేళ్లు, వికలాంగులకు పదేళ్లు వయస్సు సడలింపు ఉంటుందన్నారు. అత్యాచారానికి గురైన మహిళలకు వన్ స్టాప్ సెంటర్ (సఖి)లో ఉద్యోగాలకు 50 శాతం రిజర్వేషన్ సౌకర్యం ఉందన్నారు. బుధవారం నుంచి ఈ నెల 16వ తేదీ వరకు జిల్లా స్త్రీ, శిశు అభివృద్ధి, మహిళా సాధికారతాధికారిణి, రూమ్ నం.506, బీ-బ్లాక్, 5వ అంతస్తు, కలెక్టర్ వారి కార్యాలయం, తిరుపతి వారి కార్యాలయం నందు దరఖాస్తులు సమర్పించాలని స్పష్టం చేశారు. విద్యార్హతలు, పూర్తి వివరాల కోసం తిరుపతి.ఏపీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్ పరిశీలించాలని వెల్లడించారు.

నిందితుడికి రిమాండ్

తిరుపతి లీగల్: చెక్ బౌన్స్ కేసులో కోర్టుకు హాజరు కానందుకు తిరుపతి భవాని నగర్‌కు చెందిన వక్కల ఉమాపతికి 15వ తేదీ వరకు రిమాండ్ విధిస్తూ తిరుపతి ఆరో అదనపు జూనియర్ ప్రత్యేక కోర్టు మంగళవారం ఆదేశాలు జారీ చేసినట్లు ఫిర్యాదు తరఫు న్యాయవాది అప్పిలి ఉమాపతి తెలిపారు. తిరుపతి కొర్లగుంటకు చెందిన జి.నాగరాజు వద్ద వక్కల ఉమాపతి రూ.6 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. ఆ సొమ్ము చెల్లించే క్రమంలో అతను నాగరాజుకు చెక్కు ఇచ్చాడు. ఆ చెక్కు బౌన్స్ అయింది. దీంతో అతను ఉమాపతిపై చెక్ బౌన్స్ కేసు దాఖలు చేశాడు. కేసు వాయిదాలకు ఉమాపతి హాజరు కాకపోవడంతో కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్‌ను జారీ చేసింది. కోర్టు కమిషనర్ ఆ వారెంట్‌ను అమలు చేస్తూ అతన్ని కోర్టులో హాజరు పరిచారు. దీంతో న్యాయమూర్తి ఉమాపతికి రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

నంది వాహనంపై కపిలేశ్వరుడి వైభవం

తిరుపతి కల్చరల్: శ్రీకపిలేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదోరోజు మంగళవారం రాత్రి సర్వాంగ సుందర అలంకారప్రియుడై శ్రీకపిలేశ్వరస్వామి అధికార నంది వాహనంపై అధిరోహించి పురవీధుల్లో విహరిస్తూ భక్తులకు కటాక్షించారు. రాత్రి 7 నుంచి 9 గంటల వరకు స్వామివారి అధికార నంది వాహనసేవ వేడుకగా సాగింది. గజరాజులు ముందు కదులుతుండా, కళాబృందాల కోలాటాలు, భజనల నడుమ స్వామివారి అధికార నంది వాహనసేవ కోలాహలంగా నిర్వహించారు. అడుగడుగునా భక్తులు స్వామి, అమ్మవారికి కర్పూర నీరాజనాలు పలికి దర్శించుకున్నారు. కాగా ఉదయం 7 నుంచి 9 గంటల వరకు స్వామివారి మకర తిరుచ్చి ఉత్సవం జరిగింది. శ్రీసోమస్కంధమూర్తిగా శ్రీకామాక్షి అమ్మవారి సమేతంగా తిరుచ్చిపై కొలువై పురవీధుల్లో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. భజన మండళ్ల కోలాటాలు, భజనలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామి పురవీధుల్లో ఊరేగుతూ దర్శనమిచ్చారు. అనంతరం ఆలయ ఆవరణలోని మండపంలో అర్చకులు స్నపన తిరుమంజనం వేడుకగా చేపట్టారు. శ్రీసోమస్కంధమూర్తి, శ్రీకామాక్షి అమ్మవారికి పాలు, పెరుగు, తేనె, పండ్లరసాలు, చందనంతో అభిషేకం చేశారు. స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరోరోజు బుధవారం ఉదయం వ్యాఘ్రవాహనం, రాత్రి గజ వాహనపై స్వామివారు దర్శనమివ్వనున్నారు. కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ దేవేంద్ర బాబు, ఏఈఓ సుబ్బరాజు, సూపరింటెండెంట్ భూపతి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు రవికుమార్, బాలకృష్ణ, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




తిరుచ్చిపై కొలువై భక్తులకు దర్శనమిస్తున్న శ్రీకామాక్షి అమ్మవారి సమేత శ్రీకపిలేశ్వరస్వామి, వాహన సేవ ముందు కోలాట భజనలు చేస్తున్న కళాకారులు

అలరించిన సంగీత, నృత్య ప్రదర్శన

తిరుపతి కల్చరల్: శ్రీకపిలేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజు మంగళవారం రాత్రి ఎస్వీ సంగీత, నృత్య కళాశాల, ఎస్వీ నాదస్వర, డోలు పాఠశాల వారి ఆధ్వర్యంలో ప్రదర్శించిన సంగీత, నృత్య కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదిపై అధ్యాపకురాలు రవిప్రభ, సుబ్రమణ్యం వారి శిష్యబృందం ప్రదర్శించిన నాదస్వర కచేరి అలరించింది. అనంతరం కళాశాల మృదంగం అధ్యాపకులు సుధాకర్, రమేష్, శంకర్ వారి శిష్య బృందంతో ప్రదర్శించిన మృదంగ లయ విన్యాసం శ్రవణానందకరంగా సాగింది. అనంతరం కళాశాల పూర్వ విద్యార్థిని సుభాషిణి బృందం ప్రదర్శించిన నృత్యాభినయం కనువిందు చేసింది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఉమాముద్దుబాల, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




నంది వాహనంపై దర్శనమిస్తున్న శ్రీకామాక్షి అమ్మవారి సమేత శ్రీకపిలేశ్వరస్వామి, కళాకారులు నాదస్వర కచేరీ ప్రదర్శన

మహా శివరాత్రి ఉత్సవాలకు ఆహ్వానం

తిరుచానూరు(చంద్రగిరి): తిరుచానూరు యోగిమల్లవరంలో వెలసిన శ్రీకామాక్షి సమేత పరాశరేశ్వర స్వామివారి మహాశివరాత్రి ఉత్సవాలు మార్చి 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు వైభవంగా నిర్వహించనున్నారు. ఆలయ చైర్మన్ శ్రీధర్ రెడ్డి మంగళవారం తిరుపతి నగర డిప్యూటీ మేయర్, సమన్వయకర్త భూమన అభినయ్ రెడ్డిని మర్యాద పూర్వకంగా ఆయన నివాసంలో కలిశారు. శివరాత్రి ఉత్సవాలకు విచ్చేసి స్వామి, అమ్మవార్లను దర్శించుకోవాలంటూ ఆహ్వాన పత్రికను అందజేశారు. మూడు రోజుల పాటు ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్యూలైన్లతో పాటు అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆయనతో పాటు ఆలయ పాలక మండలి సభ్యులు వాసు, ఉప సర్పంచ్ సునీల్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డిని శివరాత్రి ఉత్సవాలకు ఆహ్వానిస్తున్న చైర్మన్ శ్రీధర్ రెడ్డి

విపత్తులప్పుడు అప్రమత్తంగా ఉండాలి

● జిల్లా కలెక్టర్ లక్ష్మీ శ

తిరుపతి అర్బన్: విపత్తుల సమయంలో నష్టాలకు తావులేకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖ, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (సెబ్) శాఖలతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా ముందస్తుగా తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అధునాతన సౌకర్యాలతో సిద్ధంగా ఉండాలని చెప్పారు. టెక్నాలజీని అవసరమైన మేరకు వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక జిల్లా అధికారి రమణయ్య వివరిస్తూ విపత్తు స్పందనలో భాగంగా వరదలు, తుపాన్లు, అగ్ని ప్రమాదాలు చేటు చేసుకున్న సమయంలో ప్రజల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మిచాంగ్ తుపాన్ సమయంలో 73 మందిని కాపాడామని వివరించారు. జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి రాజేంద్ర వివరిస్తూ సారా, గంజాయి, మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఎప్పటికప్పుడు నియంత్రిస్తున్నామని తెలిపారు. చెన్నై, బెంగళూరు సరిహద్దు చెక్‌పోస్టుల్లో తరచూ తనిఖీలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. గంజాయి నియంత్రణలో 2023లో అత్యధికంగా 64 కేసులు నమోదయ్యాయని, మాదక ద్రవ్యాల నియంత్రణ, నిరోధానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని చెప్పారు. కళాశాలలు, ముఖ్యమైన కూడళ్లలో మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాలు, చట్టపరమైన చర్యలపై హోర్డింగులు ప్రచార సామగ్రి వినియోగించి అవగాహన కల్పించాలని సూచించారు. వైజాగ్, బెంగళూరు, చెన్నై నుంచి రాకపోకలపై నిఘా ఏర్పాటు చేశామని, అలాగే రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తమిళనాడు, కర్ణాటక సరిహద్దులో ఆరు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో సెబ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

సీకాలేపల్లిలో పల్లెబాట



వైఎస్సార్‌సీపీ నాయకులతో చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి

రామచంద్రాపురం: మండలంలోని చిట్టత్తూరు కాలేపల్లి పంచాయతీలో మంగళవారం తుడా చైర్మన్, చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సోదరుడు చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి పల్లె బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల జాబితాను లబ్ధిదారులకు అందించారు. వారికి ప్రతి గడపలో మహిళలు మంగళ హారతులు పట్టారు. జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని, చంద్రగిరిలో చెవిరెడ్డి కుటుంబాన్ని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి, జెడ్పీటీసీ ఢిల్లీ భానుకుమార్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి, తిరుపతి జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ రఘునాథరెడ్డి, ఎంపీటీసీలు మంజుల, చంద్రశేఖర్ రెడ్డి, మునీంద్ర యాదవ్, రాజేష్, డివిజన్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, వెంకటరెడ్డి, మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు సిద్ధారెడ్డి, యశ్వంత్, భాస్కర్, మోహన్, సెంథిల్, గ్రామస్తులు పాల్గొన్నారు.



చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డికి గజమాలతో స్వాగతం పలుకుతున్న మహిళలు

సిద్ధార్థలో క్యాంపస్ సెలక్షన్స్



ఉద్యోగాలు సాధించిన విద్యార్థులతో విద్యాసంస్థల చైర్మన్ కొండారెడ్డి

తిరుపతి రూరల్: సీగొల్లపల్లిలోని సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన క్యాంపస్ సెలక్షన్స్‌లో విద్యార్థులు అద్భుత ప్రతిభ చూపి 28 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు విద్యాసంస్థల చైర్మన్ వై.కొండారెడ్డి తెలిపారు. ప్రముఖ కోర్ కంపెనీలు షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్, ఇండోపోల్ సోలార్ సంస్థలు సంయుక్తంగా ఈ క్యాంపస్ సెలక్షన్స్‌లో పాల్గొన్నట్లు తెలిపారు. కళాశాలలో బీటెక్ ఫైనల్ ఇయర్ ఈఈఈ, ఈసీఈ, ఎంఈ విద్యార్థులకు వివిధ అంశాలపై సంస్థల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారని, వీరిలో 28 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేసినట్లు చెప్పారు. ఉద్యోగాలకు ఎంపికైన వారికి ఏడాదికి రూ.4.2 లక్షల వార్షిక వేతనం అందుకోనున్నారని, ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను ఆయన అభినందించారు. ప్రిన్సిపల్ డాక్టర్ రాజశేఖర్, ప్లేస్‌మెంట్ డైరెక్టర్ స్వామినాథ్, ఎలక్ట్రికల్ విభాగాధిపతి బాలసుబ్రమణ్యం, భాస్కర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

పారదర్శకంగా సార్వత్రిక ఎన్నికలు

తిరుపతి తుడా: రానున్న సార్వత్రి ఎన్నికలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహిస్తామని, దీనికి జాతీయ ఎన్నికల కమిషనర్ నిబంధనలను అనుసరించి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని తిరుపతి నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి, కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ స్పష్టం చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల సన్నద్ధతపై తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న చర్యలపై మంగళవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆమె సమావేశం నిర్వహించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ తిరుపతి నియోజకవర్గంలో 267 పోలింగ్ బూత్‌లు ఉండగా, 1,500 ఓటర్లు దాటిన పోలింగ్ బూత్‌లు 4 ఉన్నాయన్నారు. వాటికి సమీపంలోనే మరో 4 సహాయ బూత్‌లు ఏర్పర్చేందుకు ఎన్నికల కమిషన్కు ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. తిరుపతి అర్బన్ తహసీల్దారు వెంకట సూర్యనారాయణరెడ్డి, మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, డిప్యూటీ తహసీల్దారు అశోక్ రెడ్డి, ఏఈఆర్వోలు, ఎన్నికల సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.



రాజకీయ పార్టీల నాయకులతో సమీక్షిస్తున్న కమిషనర్ అదితి సింగ్

షట్టర్ దొంగల అరెస్ట్

తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం అవిలాల పంచాయతీ పరిధిలో దుకాణాల షట్టర్లను పగలకొట్టి దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను తిరుపతి రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. తిరుపతి రూరల్ సీఐ తమీమ్ అహ్మద్ తెలిపిన వివరాల మేరకు.. ఇటీవల అవిలాల వద్ద దుకాణాల షట్టర్లను పగలకొట్టి తిరుపతి బొమ్మగుంటకు చెందిన గాయం గణేష్ రెడ్డి, సాకే దినేష్ దొంగతనానికి ప్రయత్నించారు. నాటి నుంచి తప్పించుకుని తిరుగుతున్నారు. సోమవారం సాయంత్రం తిరుపతి రూరల్ మండలం రామానుజపల్లి సర్కిల్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తమీమ్ అహ్మద్ తెలిపారు.

ఆయుర్వేద వైద్యునికి కేంద్ర విశిష్ట పురస్కారం

తిరుపతి తుడా: టీటీడీ ఆయుర్వేద వైద్యశాలతో పాటు తిరుపతి నగరంలో 36 ఏళ్లుగా ఆయుర్వేద వైద్యులుగా విశేష సేవలందించిన డాక్టర్ మురళీకృష్ణకు కేంద్ర విశిష్ట పురస్కారం లభించింది. ఆయన సేవలను గుర్తించిన ఆయుష్ అనుబంధ సంస్థ నేషనల్ అకాడమీ ఆఫ్ ఆయుర్వేదిక్ అత్యున్నత పురస్కారాన్ని అందజేసింది. మంగళవారం ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ మురళీకృష్ణను ఫెలో ఆఫ్ నేషనల్ అకాడమీ ఆఫ్ ఆయుర్వేదిక్ అవార్డుతో ఘనంగా సత్కరించింది. కేంద్ర ఆయుష్ విభాగం కార్యదర్శి డాక్టర్ రాజేష్ కొటేచా చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ భారతీయ సనాతన వైద్య విధానాన్ని ప్రజలందరికీ అందించేందుకు తన వంతు కృషి చేశానన్నారు. రాష్ట్రీయ ఆయుర్వేద విద్యాపీఠం అధ్యక్షులు పద్మభూషణ్ వైద్య దేవేంద్ర త్రిగురు, నేషనల్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ వందన, ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద డైరెక్టర్ తనుజ నేస్రి పాల్గొన్నారు.



డాక్టర్ మురళీకృష్ణను విశిష్ట పురస్కారంతో సత్కరిస్తున్న దృశ్యం

వర్మీ కంపోస్ట్ తయారీపై శిక్షణ



శిక్షణకు హాజరైన మహిళలకు వర్మీ కంపోస్ట్‌ను అందజేస్తున్న డీన్ ప్రభాకర్‌రెడ్డి

తిరుపతి సిటీ : స్థానిక ఎస్వీ వ్యవసాయ కళాశాల కీటక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గ్రామీణ మహిళలకు వర్మీ కంపోస్ట్ ఎరువుల తయారీపై మంగళవారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేట్ డీన్ డాక్టర్ జి.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ మహిళలు ఇంటిలోని వ్యర్థాలను పశువుల ఎరువులతో కలిపి ఇంటి వద్దనే వర్మీ కంపోస్ట్‌ను తయారు చేసుకోవచ్చన్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాలలో పెంచుకునే పెరటి తోటలకు విరివిగా కంపోస్ట్‌ను ఉపయోగించుకుంటే మంచి దిగుబడికి అవకాశం ఉంటుందన్నారు. రసాయన రహిత ఆకుకూరలు, కూరగాయలను గ్రామీణ మహిళలు పండించవచ్చని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో ఇటీవల కాలంలో ప్రాచుర్యం పొందుతున్న మిద్దెతోటలకు సైతం వర్మీకంపోస్ట్‌ను ఉపయోగిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. అనంతరం వర్మీ కంపోస్ట్ తయారు చేసే పద్ధతులను అధ్యాపకులు మహిళలకు వివరించారు. తయారు చేసిన వర్మీకంపోస్ట్‌ను హాజరైన మహిళలకు ఆయన అందజేశారు. శిక్షణలో ప్రొఫెసర్ రాజశ్రీ, డాక్టర్ ఎంఎస్‌వీ చలం, తిరుపతి గ్రామీణ ప్రాంత మహిళలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.

రూ.కోటి నగదు స్వాధీనం



నగదుకు సంబంధించిన వివరాలను పరిశీలిస్తున్న ఎస్‌ఐ అనిత

చంద్రగిరి: కారులో తరలిస్తున్న సుమారు కోటి రూపాయల నగదును చంద్రగిరి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించి నగదును తిరిగి అప్పగించిన ఘటన మంగళవారం మండల పరిధిలోని పనపాకం టోల్ ప్లాజా వద్ద చోటుచేసుకుంది. వివరాల్లోకెళితే... బెంగళూరుకు చెందిన ఓ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి చెందిన ప్రతినిధులు సుమారు కోటి రూపాయాలను బెంగళూరులోని ఓ బ్యాంక్‌లో విత్‌డ్రా చేసుకుని, కారులో చెన్నైకి బయల్దేరారు. సాధారణ వాహనాల తనిఖీల్లో భాగంగా పనపాకం టోల్‌ప్లాజా వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా పోలీసు సిబ్బంది నగదును గుర్తించారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్‌ఐ అనిత నగదుకు సంబంధించిన పత్రాలను చూపించాలని కోరారు. అనంతరం పత్రాలను పరిశీలించిన ఆమె ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. పత్రాలు అన్నీ సక్రమంగానే ఉన్నాయని గుర్తించిన పోలీసులు రూ.కోటి నగదును కంపెనీ వారికి అందజేయడంతో వారు నగదుతో పాటు చెన్నైకి బయల్దేరి వెళ్లారు.

శాస్త్ర పరిరక్షణలో ఎన్ఎస్‌యూదే ప్రథమ స్థానం



భూమిపూజలో కంచి కామకోటి పీఠం అధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి

తిరుపతి సిటీ: శాస్త్ర పరిరక్షణలో జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం (ఎన్ఎస్‌యూ) ప్రథమ స్థానంలో ఉందని కంచి కామకోటి పీఠం అధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి కొనియాడారు. మంగళవారం వర్సిటీలో జరిగిన శంకరాచార్య భాష్య మండప భూమి పూజ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ సంస్కృత విద్యాలయంతో పాటు సంస్కృత భాష, శాస్త్రాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. అనంతరం వీసీ జీఎస్ఆర్ క్రిష్ణమూర్తి మాట్లాడుతూ వర్సిటీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి పాద స్పర్శతో పవిత్రమైందన్నారు. భారతీయ సనాతన ధర్మాన్ని, సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ కొరకు వర్సిటీ పనిచేస్తుందన్నారు. అకడమిక్ డీన్ టీవీ రాఘవాచార్యులు, కే.గణపతి భట్, రిజిస్ట్రార్ రమాశ్రీ పాల్గొన్నారు.